కౌంటింగ్ సిబ్బంది సమయపాలన పాటించాలి

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

విత్తన ప్యాకెట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు రూరల్, మే 31 : మహబూబాబాద్‌లో నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌లో పాల్గొనే సిబ్బంది సమయపాలన పాటించాలని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి కౌంటింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 4న జరగనున్న ఓట్ల లెక్కింపు కోసం 22 టేబుల్స్ ఏర్పాటు చేసి 22 రౌండ్లలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తిచేయనున్నట్లు తెలిపారు. కౌంటింగ్‌లో పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏఆర్వో చిత్రామిశ్రా కౌంటింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్‌ల కౌంటింగ్ విధి విధానాలను వివరించారు. అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజం

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సహజమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం జడ్పీ సీఈవో రమాదేవి ఉద్యోగ విరమణ పొందగా జడ్పీ కార్యాలయంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ శ్రీజ, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, డీఆర్‌డీవో ఎన్ శ్రీనివాస్‌కుమార్, ఇతర అధికారులు హాజరై రమాదేవి దంపతులను పూలమాలలతో సత్కరించి జ్ఞాపికను అందించారు.

అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే చర్యలు

రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయించే దుకాణాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మీ ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆమె వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లాలో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆమె వెంట డీఏవో విజయ్‌చంద్ర, ఏడీ శ్రీపాల్, ఏవో సంతోష్ ఉన్నారు.

10లోగా పనులు పూర్తి చేయాలి

- ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, మే 31 : పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాల కల్పన పనులను ఈనెల 10లోగా పూర్తి చేయాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని పాఠశాలల్లో చేపట్టిన పనుల పురోగతి, బడిబాటలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, విద్యాశాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు జూన్ 12న పునఃప్రారంభం కానున్నందున పనులన్నింటినీ 10లోగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు అవసరం ఉంటే ఈ నెల 2 వరకు నివేదిక అందజేయాలని, బడిబాటలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లను పెంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 319 ప్రాథమిక పాఠశాలల్లో డిజిటల్ విద్యా బోధన జరుగుతున్నదని, చదువు మాన్పిస్తున్న బాలికల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. విద్యార్థుల డ్రాప్ అవుట్స్ శాతాన్ని తగ్గించాలని, ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించేందుకు ఇంటింటా సర్వే చేయాలని, కేజీబీవీ పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. సమీక్షలో డీఈవో రాంకుమార్, డీపీవో నారాయణరావు, డీఆర్డీవో నరేశ్, సెక్టోరియల్ అధికారి కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటమ్మ సేవలు అభినందనీయం..

జిల్లా ప్రజారోగ్య నర్సింగ్ అధికారి వెంకటమ్మ సేవలు అభినందనీయమని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం ఆమె ఉద్యోగ విరమణ పొందగా కలెక్టరేట్‌లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ హాజరై వెంకటమ్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, సీపీవో సామ్యూల్, జిల్లా అధికారులు అవినాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 9న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 17 కేంద్రాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష జరుగుతుందని, 9 గంటల నుంచే అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. 10 గంటల అనంతరం ఎవరినీ లోనికి అనుమతించరని, 9.30 గంటల నుంచి అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకుంటారని తెలిపారు. పరీక్షా కేంద్రం లోపలికి సెల్‌ఫోన్లు, పేజర్లు, బ్లూటూత్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, ఆభరణాలు, బూట్లు అనుమతించరని పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయం ముగిసే వరకు హాల్ నుంచి బయటకు రావద్దని, హాల్ టికెట్‌పై ముద్రించిన సూచనలను అభ్యర్థులు తప్పకుండా పాటించాలని సూచించారు. అభ్యర్థులు నేటి (శనివారం) నుంచి హాల్ టికెట్లను కమిషన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఏదైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భవేశ్ మిశ్రా తెలిపారు.

అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

భూపాలపల్లి రూరల్, మే 31 : రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 2న ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను శనివారం విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపాన్ని ముస్తాబు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించే వేడుకలకు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.

తొలితరం ఉద్యమకారులకు సన్మానం

ఉద్యమకారులను సన్మానిస్తున్న మలితరం ఉద్యమకారులు

మహదేవపూర్, మే 31 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తొలితరం ఉద్యమకారులను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహదేవపూర్ శాఖ ఆధ్వర్యంలో మలితరం ఉద్యమకారులు శుక్రవారం సన్మానించారు. వారిలో 1969లో ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ ఎలమంద్ర వామన్‌రావు దంపతులు, ప్రముఖ కవి తోపుచర్ల రంగారావు, ఎండీ రహీముద్దీన్, ఆరుట్ల వేంకటేశ్వరాచార్య, పొన్నాల కిషన్‌రావు, ఎండీ శంషీర్ బేగ్, మాజీ ఉప సర్పంచ్ ఎండీ గయాస్‌ఖాన్, మేసినేని కేశవరావు, తన్నీరు అంకమ్మ, ఎండీ బషీర్ ఖాన్, ఆర్య వైశ్య సంఘం నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి చిటికేసి కిషన్ దంపతులు ఉన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహదేవపూర్ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు అయూబుద్దీన్, దేవేందర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్య

వార్డులో నిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎంహెచ్‌వో

ఏటూరునాగారం, మే 31 : సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్య వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలోని జనరల్, ప్రసూతి, బాలింతలు, ఎస్ఎన్‌సీయూ కేంద్రాలను పరిశీలించారు. వైద్యశాలలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఎస్ఎన్‌సీయూలో శిశువులకు అందుతున్న చికిత్సపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. అన్ని వార్డులకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. డయాలసిస్ సెంటర్‌ను సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రొయ్యూరు పీహెచ్‌సీ పరిధిలోని ఏడు సబ్ సెంటర్ల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గర్భిణుల నమోదు, పిల్లలు, టీకాలు, బీపీ, షుగర్, టీబీ పేషంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం ప్రారంభం కానున్నందున రోగాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లోనే కాన్పులు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో పవన్ కుమార్, మెడికల్ ఆఫీసర్లు సుమలత, సుచిత్ర, చాముండేశ్వరి, అనూష, సూపర్‌వైజర్లు వెంకటరెడ్డి, భాస్కర్, ఫార్మాసిస్టు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సై ఇబ్బంది పెడుతున్నాడు..

- వాట్సాప్‌లో వైరల్ అవుతున్న పోస్టు
- 'సీతక్కసైన్యం' గ్రూప్ వేదికగా ఆరోపణలు

ములుగు, మే 31(నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా ఎస్సై తన కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నాడంటూ ఓ వ్యక్తి వాట్సాప్ గ్రూప్‌లో శుక్రవారం చేసిన పోస్టు చర్చనీయాంశంగా మారింది. వివరాలిలా ఉన్నాయి. 'సీతక్క సైన్యం' అనే వాట్సాప్ గ్రూప్‌లో మధ్యాహ్నం 1.39 గంటల సమయంలో 'నాపై పస్రా పీఎస్‌లో కేసు నమోదైంది... నేను దొరకడం లేదని ఎస్సై మా అమ్మ, నాన్న, భార్య, పిల్లలను బెదిరిస్తున్నాడు.. పలు మార్లు ఫోన్ కూడా చేశాడు' అని పోస్టు చేశాడు. ఎస్సైని లక్ష్యంగా చేసుకొని పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. అయితే 'అసభ్య పోస్టులు చేసినందుకు మీపై కేసు నమోదైంది.. స్టేషన్‌కు రావాలి' అని సదరు వ్యక్తికి పస్రా ఎస్సై, కానిస్టేబుల్ కాల్ చేస్తే.. 'మీపై గట్టి చర్యలు తీసుకోవాల్సి వస్తుంది' అని ఎస్సైని అన్న వాయిస్ కాల్ రికార్డ్ కూడా గ్రూప్‌లో వైరల్‌గా మారింది. ఈ విషయమై ఎస్సై కమలాకర్‌ను వివరణ కోరగా కాంగ్రెస్ నాయకుడు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డికి నాలుగు రోజుల పాటు అసభ్యకరమైన సందేశాలు రాగా అతను మే 14న పీఎస్‌లో ఫిర్యాదు చేశాడని, దీంతో కేసు నమోదు చేసి సదరు వ్యక్తికి కాల్ చేసి స్టేషన్ బెయిల్ తీసుకునేందుకు రావాలని చెప్పామన్నారు. కాగా, తమ దర్యాప్తులో ఒక్క సిమ్ కార్డును 14 మొబైల్ ఫోన్లలో వాడినట్లు తేలిందని, సదరు నంబర్ మహబూబాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి పేరు మీద ఉందని, అతడిని విచారిస్తే సిమ్ పోగొట్టుకున్నట్లు తెలిపాడని అన్నారు. సిమ్ దొరికిన వ్యక్తి ఆ నంబర్ నుంచి తప్పుడు పోస్టులు చేశాడని, ప్రస్తుతం నంబర్‌ను ట్రేస్ చేయగా ఇల్లందు లొకేషన్ చూపిస్తున్నదని వివరించారు. నంబర్ వాడుతున్న వ్యక్తిని త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

పొగాకు వాడకం అత్యంత ప్రమాదకరం

- వరల్డ్ నో టుబాకో డే కార్యక్రమంలో వక్తలు
- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ర్యాలీలు

గణపురం : చెల్పూర్‌లో ప్రజలు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న వైద్యాధికారి

ములుగు రూరల్/ఏటూరునాగారం/వాజేడు/గణపురం/కాటారం, మే 31 : పొగాకు ఉత్పత్తులు అత్యంత ప్రమాదకరమని, వాటి వాడకాన్ని ప్రజలు తగ్గించాలని వక్తలు సూచించారు. దేశంలో ప్రతి ఎనిమిది మంది యువకుల్లో ఒకరు పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడుతున్నారని అన్నారు. మూడు లక్షలకు పైచిలుకు మరణాలు కేవలం పొగాకు ఉత్పత్తుల వల్లనే సంభవిస్తున్నాయని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అంచనా వేసిందన్నారు. శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ములుగు ప్రభుత్వ దవాఖాన నుంచి గ్రామ పంచాయతీ వరకు ఆరోగ్య సిబ్బంది చేపట్టిన ర్యాలీలు డీఎంహెచ్‌వో అప్పయ్య ప్రారంభించారు. పొగ తాగే వారితో పాటు పక్కనున్న వారికి కూడా హానికరమన్నారు. అనంతరం పలు పాన్, కిరాణా షాపులను సందర్శించి ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్‌నాయక్, వైద్యాధికారులు పవన్, శ్రీకాంత్, ప్రసాద్, సిబ్బంది తిరుపతయ్య, భూపాల్‌రెడ్డి, దుర్గారావు, సంపత్‌రావు, భాస్కర్, సంపత్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఏటూరునాగారం సామాజిక వైద్యశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రొయ్యూరు మెడికల్ ఆఫీసర్ సుమలత, వైద్య సిబ్బంది స్వరూపారాణి, కమల, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు. వాజేడు మండలంలోని ప్రగళ్లపల్లి పల్లె దవాఖాన నుంచి గ్రామంలోని వీధుల్లో శుక్రవారం వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు కొమురం మహేందర్, జ్ఞానస,హెల్త్ సూపర్‌వైజర్లు కోటిరెడ్డి, వెంకటరమణ, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని చెల్పూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి స్వాతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు ఉత్పత్తులు ఉపయోగించమని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది కృష్ణవేణి, విజయలక్ష్మి, పరమేశ్వర్, అనసూయ తదితరులు పాల్గొన్నారు. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మౌనిక ఆధ్వర్యంలో ఆయుష్మాన్ మందిరంలో పొగాకు వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ తిరుపతిరెడ్డి, సీహెచ్‌వో నిర్మల, ఎంపీహెచ్‌వో తిరుపతి, హెల్త్ అసిస్టెంట్లు కాపర్తి రాజు, తేజావత్ సమ్మయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ..

చిట్యాల (మొగుళ్లపల్లి), మే 31 : క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రమ శిక్షణ అలవడుతుందని భూపాలపల్లి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు అన్నారు. నెల రోజులుగా మండలంలోని ఇస్సిపేటలో నిర్వహిస్తున్న కబడ్డీ ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కబడ్డీ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రతిరోజూ ప్రాక్టీస్ చేయాలని, ఏదైనా అవసరం కోసం కోచ్‌లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఖోఖో ఇండియా జిల్లా కోచ్ చల్లా శ్రీనివాస్‌రెడ్డి, సెంటర్ కోచ్ శ్రీరాజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

కాటారంలో..

కాటారం : జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గారెపల్లి టీచర్స్ కాలనీలో నెల రోజులుగా నిర్వహిస్తున్న ఖోఖో వేసవి క్రీడా శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. పీఈఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ క్రీడాకారులను ఉద్దేశించి మాటాడుతూ క్రీడలు మానసిక ఒత్తిడిని తొలగించడంతో పాటు శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. నేటి తరం పిల్లలు ఎక్కువగా మొబైల్ ఫోన్లకు బానిసలుగా మారుతున్నారని, క్రీడల వైపు దృష్టి మళ్లించే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఖోఖో కోచ్ అశోక్‌కుమార్, రెవెన్యూ ఉద్యోగులు సందీప్, శ్రీనివాస్, భాస్కర్, ఉపాధ్యాయులు శరత్, మహేశ్, నాగరాజు, మోహన్, శ్రీనివాస్, సృజన్ ఉన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై మంత్రి స్పందించాలి

పలిమెల, మే 31 : ఇసుక అక్రమ తవ్వకాలపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందించాలని పలిమెల బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జవ్వాజి తిరుపతి ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని పంకెన గ్రామంలోని ఇసుక క్వారీల్లో మనుషులతో తవ్వకాలు జరపాల్సి ఉండగా నిర్వాహకులు భారీ యంత్రాలతో పనులు చేయిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో క్వారీలను ఏర్పాటు చేశారని, టీఎస్ఎండీసీ అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతో పనులు చేస్తూ పర్యావరణానికి, ప్రజలకు నష్టం వాటిల్లేలా చేస్తున్నారన్నారు. ఇసుక క్వారీల్లో జరుగుతున్న అక్రమాలపై జిల్లా కలెక్టర్, స్థానిక మంత్రి స్పందించాలని కోరారు.

ప్రగళ్లపల్లి పల్లె దవాఖాన పరిశీలన..

వాజేడు, మే 31 : మండలంలోని మొరుమురు పంచాయతీలోని ప్రగళ్లపల్లి గ్రామంలోని పల్లె దవాఖానను శుక్రవారం వాజేడు పీహెచ్‌సీ వైద్యాధికారి కే మహేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పల్లె దవాఖానలో అందజేస్తున్న వైద్యసేవలపై ఆరాతీయడంతో పాటు రిజిస్టర్లు పరిశీలించారు. వైద్యం కోసం వచ్చే వారికి అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని సూచించారు. వైద్యాధికారి జ్ఞానస, హెల్త్‌సూపర్‌వైజర్స్ కోటిరెడ్డి, వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నారం బరాజ్‌లో రెండు లక్షల టన్నుల ఇసుక తీసివేత

కాళేశ్వరం, మే 31: మహదేవపూర్ మండలంలోని అన్నారం (సరస్వతీ) బరాజ్‌లో రెండు లక్షల టన్నుల ఇసుక తీసినట్లు కాళేశ్వరం ప్రాజెక్టు (ఇసుక) పీవో తారక్‌నాథ్‌రెడ్డి తెలిపారు. బరాజ్‌లో మొత్తం 9 లక్షల టన్నుల ఇసుకకు రెండు లక్షల టన్నుల ఇసుకను తీసినట్లు పేర్కొన్నారు. గేట్ల వద్ద ఉన్న ఇసుక మొదటగా తీస్తే బరాజ్ పరీక్షలకు వీలుగా ఉంటుందని, అందుకోసమే ఏప్రిల్ 23 నుంచి ఇసుక తీస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఏడు లక్షల టన్నుల ఇసుక తీయాల్సి ఉందని, వర్షాలు పడేంత వరకు పనులు కొనసాగుతాయన్నారు. ఇసుక క్వారీకి ప్రతిరోజూ 100 నుంచి 200 లారీలు వస్తున్నట్లు తెలిపారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

భూపాలపల్లి రూరల్, మే 31 : క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పొక్కూరి చిన్న రాజయ్య అన్నారు. శుక్రవారం కృష్ణకాలనీ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాకారుల ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. రన్నింగ్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్‌కస్ త్రో, జావలిన్ త్రో విభాగాల్లో క్రీడాకారులను ఎంపిక చేశారు. వీరు ఈ నెల 6, 7 తేదీల్లో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సమ్మయ్య, సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

భౌతిక శాస్త్రంపై వివక్ష తగదు

గణపురం, మే 31 : భౌతిక శాస్త్రంపై వివక్ష తగదని ఎఫ్‌పీఎస్టీ జిల్లా అధ్యక్షుడు బిల్లా రఘునాథరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలల్లో 6, 7 తరగతులకు గణితం బోధించాలని భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులను ఆదేశించడంపై మండిపడ్డారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉన్నత విద్యలో ఎంతో ముఖ్యమైన భౌతిక శాస్త్రాన్ని ప్రభుత్వం 50 మార్కులకు కుదించి నాలుగు పీరియడ్లతో సరిపెడుతూ, గణిత శాస్త్రం బోధించాలనడం సరైంది కాదన్నారు. ప్రధాన కార్యదర్శి రాజబాబు, సైన్స్ ఆఫీసర్ స్వామి , సుబాకర్, మధు, గోన శీను, రవీందర్, కవిత, పద్మజ, రాజునాయక్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

వెంకటాపురం (నూగూరు) మే 31 : మండల కేంద్రంలో శనివారం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా శిబిరాన్ని విజయవంతం చేయాలని సంస్థ అధ్యక్షుడు సాయిప్రకాశ్ కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, MOHAMMED KHAJA SHAMSUDDIN GULRAIZ, S/o. MD KHAJA MOINUDDIN, R/o. H.No. 7-7-131, Ujili base, Hanamkonda, Warangal-Hanumakonda -506011, T.S., India, have Changed my name to MD KHAJA SHAMSUDDIN and solemnly declare.
NTW-00

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

రక్తదానం చేస్తున్న నేహా బేగం

గర్భిణికి మహిళా పోలీస్ రక్తదానం

ఏటూరునాగారం, మే 31 : మంగపేట మండలం చెరుపల్లికి చెందిన రమాదేవి గర్భిణీని ఏటూరునాగారం వైద్యశాలలో శుక్రవారం చేరింది. ప్రసవ సమయంలో రక్తం అవసరం ఉండడంతో బ్లడ్‌డోనర్స్ ఆధ్వర్యంలో సమాచారాన్ని వాట్సాప్‌లో పోస్టుచేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఏఎస్సై వద్ద రైటర్ (మహిళా కానిస్టేబుల్)గా పనిచేస్తున్న నేహా బేగం స్పందించారు. వెంటనే రక్త నిధి కేంద్రానికి వెళ్లి శనివారం రక్తదానం చేశారు. మహిళా పోలీస్ మానవత్వంతో ముందుకు వచ్చి ప్రసవ సమయంలో రక్తం ఇవ్వడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. తమకు ప్రాణదాతగా నిలిచిదంటూ రమాదేవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బ్లడ్ డోనర్స్ తరపున ఆమె ను శాలువా కప్పి సన్మానించారు. బ్లడ్ డోనర్స్ నిర్వాహకులు వహీద్, చెన్నేశ్వర్ రావు, రహీం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యూ ట్యూబ్ చానల్ యజమానిపై కేసు

భూపాలపల్లి రూరల్, మే 31 : భూపాలపల్లి పట్టణంలోని సీఆర్ నగర్‌కు చెందిన మేడారం యూ ట్యూబ్ చానల్ యజమాని పరకాల సమ్మయ్య గౌడ్‌పై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు సీఐ నరేశ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం మేరకు పట్టణంలోని రెడ్డికాలనీకి చెందిన క్యాతం సతీశ్‌కుమార్ తనపై సమ్మయ్య గౌడ్ ఉద్దేశపూర్వకంగా అసత్యపు పోస్టులు పెడుతున్నాడని, తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సమ్మయ్య గౌడ్‌పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు సీఐ తెలిపారు.

విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలి

గోవిందరావుపేట : రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న ఎస్సై కమలాకర్

భూపాలపల్లి రూరల్ /వెంటకటాపూ